ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 12.05.2024 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికల నాలుగో దశ పోలింగులో భాగంగా 9 రాష్ట్రాలు , ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 96 లోక్ సభ స్థానాలలో ప్రచారం నిన్నటితో ముగిసింది.
2. బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్‌లో తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.
3. అఫ్ఘనిస్తాన్‌లో భారీ వర్షాలు , ఆకస్మిక వరదల కారణంగా 300 మందికి పైగా మరణించారని UN ధృవీకరించింది.
4. ఐపిఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా ఈరోజు చెన్నై సూపర్ కింగ్స్ , రాజస్థాన్ రాయల్‌స్ తోనూ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, ఢిల్లీ క్యాపిటల్‌స్ జట్టుతోనూ తలపడతాయి.

**CAMPAIGNING**

9 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 96 లోక్ సభ స్థానాలకు జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది. ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 175 స్థానాలకు , ఒడిశాలోని 147 స్థానాలకు గాను 28 స్థానాలకు రేపు శాసనసభ ఎన్నికలు జరు గుతాయి. తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు గా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు ర్యాలీలు నిర్వహించారు. నిన్న ఒడిశాలోని కంధమాల్, బలంగీర్, బర్గఢ్‌లలో జరిగిన ర్యాలీలలో ప్రధానమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు నరేంద్ర మో దీ ప్రసంగించారు. జార్ఖండ్‌లోని చత్రాలో ర్యాలీ కూడా నిర్వహించారు. నిన్న తెలంగాణలోని వికారాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో బీజేపీ జాతీయ

అధ్యక్షుడు జేపీ నడ్డా రోడ్ షో నిర్వహించారు.     బీహార్‌లోని సమస్తిపూర్‌లో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగించారు. ఉత్తర మహారాష్ట్రలోని నందుర్‌బార్ జిల్లాలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడప లోక్‌సభ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. దర్భంగాలోని అలీనగర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆర్జేడీ సీనియర్ నేత తేజస్వీ ప్రసాద్ యాదవ్ ప్రసంగించారు.

NSD

**CEO:**

లోక్ స భ ఎన్నికలకు తెలంగాణలో ప్రచారం      నిన్న  సాయంత్రంతో ముగిసింది . నక్సలైట్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ప్రచారం సాయంత్రం నాలుగు గంటలకు   ,  ఇతర ప్రాంతాల్లో ఆరు గంటలకు ప్రచారాన్ని ముగించారు. రేపు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.      తెలంగాణ రాష్ట్ర   ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... పోలింగ్ బృందాలు    ఈ ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్తాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల 900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ నిర్వహిస్తారు.       144 సెక్షన్ అమల్లోకి రావడంతో , పోలింగ్ కేంద్రాల సమీపంలో నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడవద్దని, బల్క్ ఎస్ఎంఎస్  లను పూర్తిగా నిషేధించారని చెప్పారు. ఇంత     వరకు రాష్ట్రంలో 320 కోట్ల రూపాయలు విలువ చేసే నగదు, కానుకలను స్వాధీనం చేసుకున్నార ని వికాశ్ రాజ్ తెలిపారు. 1 లక్షా 90 వేల మంది సిబ్బందిని ఎన్నికల విధుల్లో వినియోగించారు. కేంద్ర సాయుధ పోలీస్ కి చెందిన 160 కంపెనీలు, సాయుధ దళాలకు చెందిన 70 వేల మంది సిబ్బంది భద్రతా విధుల్లో ఉంటారు. అనేక నియోజకవర్గాల్లో ఎక్కువ మంది అభ్యర్థుల పోటీలో ఉన్న కారణంగా బ్యాలెట్ యూనిట్లపై ఉన్న అభ్యర్థుల పేర్ల వరసను జాగ్రత్తగా చూడాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

MSL

**PM-WEST BENGAL VISIT**

బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ లోక్‌సభ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఈరోజు పశ్చిమ బెంగాల్‌లో బహిరంగ సభల్లో పాల్గొం టారు. నిన్న సాయంత్రం కోల్‌కతా చేరుకున్న ప్రధానమంత్రి రాజ్‌భవన్‌లో బస చే శారు. మోదీ ఈరోజు నాలుగు బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు . బరాక్‌పూర్ పార్టీ అభ్యర్థి అర్జున్ సింగ్‌కు మద్దతుగా ఉత్తర 24 పరగణాల జగత్‌దల్‌లో బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత హౌరాలోని పంచలా, హుగ్లీ జిల్లాలోని చింషురా , పుర్షురాలో మూడు బహిరంగ సభల్లో పాల్గొంటారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

NSD

**GOYAL-MUMBAI NAMO YATRA**

లోక్ సభ ఎన్నికల ఐదో దశ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఉత్తర ముంబైలో ఎన్నికల సభలో మాట్లాడుతూ... మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై దృష్టి సారించి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముంబయిలోని కండివాలి వద్ద గౌతమ్ నగర్ నుండి జన్ ఆశీర్వాద రథంతో ప్రారంభమైన నమో యాత్రలో గోయల్ పాల్గొన్నారు.

NSD

**KHARGE-ECI**

ఇదిలా ఉండగా ప్రతి దశ ఎన్నికల తర్వాత మొత్తం ఓటింగ్ శాతాన్ని ప్రకటించేందుకు ఎన్నికల సంఘం అనుసరిస్తున్న పద్ధతిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. ఖర్గే ఎన్నికల కమిషన్‌కు రాసిన లేఖలో , పబ్లిక్ డొమైన్‌లో పోలైన ఓట్ల సంఖ్యను పూర్తిగా బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సూచించారు. ఎన్నికలపై ఆసక్తి ఉన్న

చాలా మంది ఓటర్లు సంపూర్ణంగా పోలైన ఓట్లను కూడా తెలుసుకోవాలనుకుంటున్నారని ఖర్గే పేర్కొన్నారు.

NSD

**REV. EC-3rd PHASE VOTER TURNOUT**

మే 7న జరిగిన లోక్‌సభ ఎన్నికల మూడో విడతలో మొత్తం 65.68 శాతం ఓటింగ్ నమోదైంది. వారిలో దాదాపు 66.89 శాతం పురుషులు , 64.41 శాతం స్త్రీలు , 25.2 శాతం మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అస్సాంలో అత్యధికంగా మహిళా ఓటర్లు 85.34 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 83.01 శాతం ఉన్నార ని ఎన్నికల సంఘం తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లో అత్యల్పంగా 56.01 శాతం మహిళా ఓటర్లు నమోదవ్వగా , గుజరాత్‌లో 56.56 శాతం పోలింగ్ నమోదైంది. ట్రాన్స్ జెండర్లు ఓటర్ల విషయానికొస్తే, గోవాలో అత్యధికంగా 75 శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం పేర్కొంది.

NSD

**ARVIND-BJP**

ఒకే దేశం - ఒకే నాయకుడు అనే ఆలోచనను బీజేపీ ప్రచారం చేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీని లేకుండా చేయాలని బీజేపీ భావిస్తోందని ఆయన అన్నారు. ఆప్ ఒక పార్టీ కాదని , ఒక సిద్ధాంతమని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో , కేజ్రీవాల్ కేంద్రంలో తదుపరి ప్రభుత్వాన్ని I.N.D.I.A కూటమి ఏర్పాటు చేస్తుందని, AAP ప్రభుత్వంలో భాగం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ కళంకిత , అవినీతి నేతలను కూడా పార్టీలో చేర్చుకుంటోందని ఆరోపించారు. ప్రతిపక్ష నేతలను జైలుకు పంపేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

NSD

**EVE. AFGHAN- FLASH FLOOD**

అఫ్ఘనిస్తాన్‌లో భారీ వర్షాలు , ఆకస్మిక వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 300 కు చేరుకుందని యునైటెడ్ నేషన్స్ ధృవీకరించింది. కుండపోత వర్షం, వరదలు ఉత్తర, వాయువ్య ఆఫ్ఘనిస్తాన్ ను కూడా దెబ్బతిశాయని UN ఫుడ్ ప్రోగ్రామ్ - సామాజిక మాధ్యమ వేదికగా తెలిపింది. ఉత్తర ప్రావిన్స్ బాగ్లాన్‌లో శుక్రవారం ఒక్కరోజే 62 మంది మరణించారు. భారీ వర్షాల కారణంగా నాలుగు ప్రావిన్స్ లలో వరదలు సంభవించాయని , దాదాపు 3 వేల ఇళ్లు ధ్వంసమయ్యాయని, వందలాది పశువులు చనిపోయాయని , రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని తాలిబాన్ ప్రతినిధి జబివుల్లా ముజాహిద్ తెలిపారు. సహాయ రక్షణ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నాయని , భారీ వరదల కారణంగా రోడ్లు దెబ్బతినడంతో క్షతగాత్రులను హెలికాప్టర్ల ద్వారా ఆసుపత్రులకు తరలించినట్లు ఆయన తెలిపారు.

NSD

**FINAL.NT. IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా గత రాత్రి కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 18 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్ జట్టు ను ఓడించింది. ముందుగా బ్యాటింగ్‌కు చేపట్టిన కోల్‌కతా నైట్ రైడర్స్ వర్షం కారణంగా మ్యాచ్ ను నాలుగు ఓవర్లు తగ్గించారు. దీంతో కోల్‌కతా నైట్ రైడర్స్ 16 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ జట్టు 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 139 పరుగులు మాత్రమే చేసింది. ఇషాన్ కిషన్ 22 బంతుల్లో 40 పరుగులు చేసి అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఈరోజు, చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో మధ్యాహ్నం 03:30 గంటలకు చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుండగా, బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగే మరొక మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్‌జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 07:30 గంటలకు ప్రారంభమవుతుంది. NSD

## CAMPAIGNING

Campaigning for the fourth phase of Lok Sabha elections, along with single-phase Assembly Polls in Andhra Pradesh and first phase of Assembly Elections in Odisha ended last evening. Voting in the fourth phase will take place on Monday in 96 Lok Sabha Constituencies spread across 9 states and a Union Territory. Simultaneously, Legislative Assembly Elections for all 175 seats of Andhra Pradesh and 28 out of 147 seats of Odisha will also be held on Monday. Top leaders of several political parties held back to back rallies to seek support in favour of their party candidates. Prime Minister and senior BJP leader Narendra Modi addressed rallies at Kandhamal, Balangir and Bargarh in Odisha yesterday. Mr Modi also held a rally at Chatra in Jharkhand. BJP leader and Union Minister Amit Shah addressed a public meeting at Vikarabad in Telangana yesterday. BJP National President JP Nadda held a road show at Tirupati in Andhra Pradesh. Congress President Mallikarjun Kharge addressed a rally in Samastipur, Bihar yesterday. Congress General Secretary Priyanka Gandhi addressed a rally in Nandurbar district of North Maharashtra. Senior Congress leader Rahul Gandhi addressed a public meeting at Kadapa Lok Sabha constituency in Andhra Pradesh. Senior RJD leader Tejashwi Prasad Yadav addressed a public meeting in Alinagar in Darbhanga.

## CEO:

Campaigning for the Loksabha election in Telangana has ended this evening. While the campaigning was ended at 4 pm at Naxal affected areas and at 6 pm in other areas. Polling will be held on 13th Monday from 7 am to 6 pm. Chief Electoral officer Vikas Raj said that poll teams will start leaving from tomorrow morning. He said the mock polling will commence at 5.30 Am and the actual polling will be held 7AM to 6 PM except in the purview of 13 Assembly segments, which are left wing extremism affected areas polling will be held for 7 am to 4 pm in these areas. He said three polling stations in remote areas have10,12,14 voters each while 13 polling stations have less than 25 voters and 23 polling stations have less than 50 voters. About 9900 polling stations have been identified as critical across the state. 12 thousand micro observers have been deployed while webcasting and videography will be done in all polling stations. The CEO said all 144 sections comes into force due to which more than four people shall not be together and display of any election material and election

related bulk SMS are totally banned. He said a total of about 320 crore rupees worth cash and freebies have been seized. Over one lakh 90 staff will be on polling duty and 160 companies of CAF and about 70 thousand personnel from other uniformed services will be deployed. He appealed to the electors that to check the order of candidates which will be displayed on Ballot units as high number of candidates in many constituencies. He also informed that an SMS service has been initiated on 1950 to know the details of polling station. He also said all basic amenities like fans and pedestal fans for queue lines, medical assistance if necessary will be available. So far, over 20 thousand voters utilised home voting.

**BAIG:MS TSP-I 11.05.2024**

**PM-WEST BENGAL VISIT**

Senior BJP leader and Prime Minister Narendra Modi will take part in public meetings in support of party's candidates in the coming phases of Lok Sabha election tomorrow in West Bengal. He arrived in Kolkata this evening and he will stay at Raj Bhavan. Mr.Modi will address four public meetings tomorrow and participate in a public meeting at Jagatdal of North 24 Parganas in support of party's Barrackpore candidate Arjun Singh. After that, he will participate in three public meetings at Panchla of Howrah, Chinshura and Purshura of Hooghly district. Tight security arrangements have been made in light of PM's visit.

**<><><>KALYAN LAHA/KOLKATA/MAIL/2353 HRS**

**GOYAL-MUMBAI NAMO YATRA**

Campaigning for the upcoming fifth phase of the election has intensified. BJP leader and Union Minister Piyush Goyal has promised to provide modern facilities in North Mumbai, with a focus on improving infrastructure and health services. Mr. Goyal participated in the Namo Yatra today, which commenced from Gautam Nagar at Kandivali in Mumbai with the Jan Ashirwad Ratha.

**<><><>C. PRARTHNA/MADHURI/MUMBAI/MAIL/0006 HRS**

**BAIG:MS TSP-I 11.05.2024**

**KGS SSP-II 11.05.2024**

**EVE. AFGHAN- FLASH FLOOD**

In Afghanistan, the UN Food Program has confirmed that the death toll has been increased to 300 due to the flash floods caused by the heavy

seasonal rains. In a social media post, the UN Food Program said that the torrential rain and devastating floods also battered north and northwestern Afghanistan. Over 62 people died in northernprovince of Baghlan yesterday alone. Earlier, the Taliban spokesperson Zabiullah Mujahid said that heavy downpours caused floods in four provinces, destroying almost 3,000 houses, killing hundreds of livestock, while damaging roads and other infrastructure, said. Rescue teams have reached the affected areas, and the injured have been taken to hospitals by helicopters as roads were closed due to heavy flooding, he added. According to authorities, since mid-April, flash flooding and other floods left about 100 people dead in ten provinces of Afghanistan, with no region entirely spared.

**<><><> VISHNU/NET/2037 HRS**

**KGS SSP-I 11.05.2024**

**REV. EC-3rd PHASE VOTER TURNOUT**

A total of 65.68 per cent of voter turnout was recorded in the third phase of Lok Sabha Election which was held on 7th of May. Among them there were nearly 66.89 per cent of males, 64.41 per cent of females and 25.2 per cent of third person's gender. According to Election Commission, the female voter turnout was highest in Assam with female voter turnout of 85.34 per cent followed by West Bengal with 83.01 per cent. Uttar Pradesh recorded the lowest female voter turnout of 56.01 per cent followed by Gujarat with 56.56 per cent. In case of third gender voters, Goa recorded the highest voter turnout of 75 per cent.

**<><>PALLAVI/2025**

KGS SSP-I 11.05.2024

**KHARGE-ECI**

Congress President Mallikarjun Kharge has raised objections over the methodology adopted by the Election Commission to publish the aggregate voter turnout after every phase of elections. In a letter to the Election Commission, Kharge suggested the commission to put out the absolute number of votes polled in the public domain. He said, many voters who are deeply interested in the elections would also like to see the absolute number of votes polled. Mr. Kharge also wondered why the urgency was not shown by the Commission in taking action against blatantly communal and casteist statement being made by the leaders of the ruling party that vitiates the election process.

<><><>Pallavi/1607

SB FSP-I 11.05.2024

**<u>ARVIND-BJP</u>**

Senior Aam Aadmi Party leader Arvind Kejriwal today accused the BJP of promoting the idea of One Nation One leader. He alleged that the BJP wants to crush the Aam Aadmi Party. He said, AAP is not a party but an ideology. In a press conference in New Delhi, Mr. Kejriwal expressed confidence that I.N.D.I.A bloc will form the next government in the Centre and AAP will be part of the government. He also accused the BJP of including tainted and corrupt leaders in the party. He alleged that the BJP is attempting to send Opposition leaders to jail. Meanwhile, BJP leader Sudhanshu Trivedi, in a press conference, said that Arvind Kejriwal has come out and is celebrating. He said, Mr. Kejriwal has finally become a part of the 'Jail Return Club' like Lalu Prasad Yadav, Jayalalithaa, and Shibhu Soren.

<><><>Bhupendra/Arpita/1354 HRS

**BAIG:MS TSP-II 11.05.2024**

**FINAL.NT. IPL CRICKET**

In IPL Cricket, Kolkata Knight Riders defeated Mumbai Indians by 18 runs in Kolkata. Put into bat first KKR scored 157 runs for seven wickets in 16 overs, after four overs were reduced due to rain with the help of Venkatesh Iyer's 42 off 21 balls. For MI, Jasprit Bumrah and Piyush Chawla bagged two wickets each. Chasing a target of 158 runs in 16 overs, MI could score only 139 runs on the loss of 8 wickets. Opening batsman Ishan Kishan emerged as the highest scorer with 40 runs off 22 balls. For KKR, Harshit Rana, Varun Chakravarthy and Andre Russel picked up two wickets each. Tomorrow, Chennai Super Kings will lock horns with Rajasthan Royals at MA Chidambaram Stadium in Chennai at 03:30 PM, while in the second match of the day, Royal Challengers Bengaluru will face Delhi Capitals at M. Chinnaswamy Stadium in Bengaluru at 07:30 PM.

**<><> CHIRAG/CB/NET/0101 HRS**